తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
10 జనవరి 2025
పేజీలు : 08



### నేడు ఆదిలక్ష్మి ఆశ్రమం నుండి
## బీదర్‌కు పాదయాత్ర

**న్యాల్‌కల్, జనవరి 09, (జనంసాక్షి):** మండలంలోని ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమం నుండి కర్ణాటకలోని బీదర్ ఝురా నరసింహస్వామి దేవాలయం వరకు పాదయాత్ర కొనసాగనుంది. ఈనెల 10, శుక్రవారం ఉదయం నుండి పాదయాత్ర, పల్లకిసేవతో మండలంలోని రామ తీర్థం, గుంజేటి, శంషాలాపూర్ గ్రామాల మీదుగా శ్రీ నరసింహ స్వామి దేవాలయానికి చేరుకోనుంది. రాత్రి 9 గంటల అనంతరం దేవాలయ ఆవరణలో ప్రత్యేకంగా భజన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నట్టు ముంగి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ దేవగిరి మహారాజ్ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర శరణగతి దీక్ష దారులు శ్రీ దేవగిరి మహారాజ్, భక్తులతో కలిసి పాదయాత్రగా చేరుకున్నారు. పాదయాత్రలో గిరిజన ఐక్యవేదిక జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు జాదవ్ శేకర్ నాయక్, రాథోడ్, సక్కులాల్, విష్ణు, సునీల్, అనిల్, ప్రకాష్, శేఖర్, దత్తురెడ్డి, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాదయాత్రగా తరలి వెళ్ళనున్నారు. పాదయాత్ర, పల్లకిసేవలో శ్రీ ఆదిలక్ష్మి మాత, శ్రీ దేవగిరి మహారాజ్ భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని గిరిజన ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.

### పాలకమండలి సభ్యులు
## దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

- దేవాలయ చైర్మన్ పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం
- జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించండి
- హాజరైన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



మిగతా 9లో..

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు

- గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి ,జనవరి 09, (జనంసాక్షి):** జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురిలతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవానికి అనువుగా జరిగే పరేడ్ ప్రదర్శనకు అన్ని శాఖల నుంచి సమన్వయం చేసుకొని వేడుకలలో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. పోలీసు శాఖ, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, జాతీయ భావాలు, దేశభక్తి గేయలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద శుభ్రత పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వేదిక వద్దకు వచ్చే మార్గాలను పరిశుభ్రంగా ఉంచడం

### గురుకులాల్లో అడ్మిషన్లకు
## దరఖాస్తు ఆహ్వానం

- గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 9, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగారామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కౌడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ పాల్గొన్నారు.

# తెరచుకున్న జ్ఞాపకాల దొంతరలు

• గత స్మృతులు నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు • ఆటపాటలతో అలరించిన పూర్వ విద్యార్థులు







**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 9, (జనంసాక్షి):** కాలచక్రం దశాబ్దాల కాలం వెనక్కువెళ్ళి గత స్మృతులు వారి ముందు కదిలాడాయి. పాఠశాలలో తాము చేసిన అల్లరి గుర్తుకొచ్చి వారి మోముల్లో నవ్వుల్.. పువ్వుల్ విరబూశాయి. మధురాతి మధురమైన ఈ క్షణాలు ఇలాగే నిలిచిపోతే ఎంత బాగుండు. అని వారంతా అనుకున్నారు. ఇదంతా ఎక్కడో కాదండోయ్. అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లాలోని అల్లదుర్గం శ్రీ వాణి విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సందడి చేశారు. తాము పదవ తరగతి పూర్తిచేసుకుని 22 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. తాము 10వ తరగతి చదివిన రోజుల్లో మాటలకందని మధురానుభూతి చిననాటి స్నేహితులను కలుసుకోవడం ఆనందం వ్యక్తం చేశారు.

**మాటలకందని మధురా సుభూతి :**
**రాంగారి కిషోర్ పూర్వ విద్యార్థి**

ఇదొక అదృష్టంగా భావిస్తున్నాను. స్నేహితులను కలుసుకోగానే పడిన కష్టాలు మాయ మయ్యాయి. స్నేహం అంటే ఇదేననిపించింది. స్వార్ధానికి తావు లేనిదే స్నేహం. ఇటువంటి అవకాశం ఎంత మందికి వస్తుంది. అదృష్టం మాకే సొంతం.

**గత స్మృతుల్లోకి వెళ్లాను :**
**ముజాఫర్ పూర్వ విద్యార్థి**

కాలగమనంలో ఎన్నిమార్పులు వచ్చినా, చెదరని, కరగని స్నేహ మాధుర్యం నన్ను ఇక్కడకు తీసుకు వచ్చింది. నాటి మాస్టర్లు, సహ విద్యార్థుల గురించి ఎన్ని కబుర్లు చెప్పుకున్నా ఇంకా చెప్పుకోవాల్సినవి మిగిలిపోతున్నాయి. 23 సంవత్సరాల తర్వాత గత స్మృతులను మళ్లీ గుర్తు చేసుకున్నాం.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరం

• బాధిత కుటుంబ సభ్యునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్



**కొమురవెల్లి, జనవరి 8 (జనంసాక్షి):** కొమురవెల్లి మండలం తపాస్‌పల్లి గ్రామానికి చెందిన ఎల్ల రామచంద్రం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూర్కెన 31500/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుకు సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృత జ్ఞతలు తెలిపారు. వారి వెంట సున్నం శ్రీనివాస్ ఉన్నారు.

# బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్స్

• బీఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొంగు రాజేందర్‌రెడ్డి సొంత ఖర్చులతో
• నిరుపేద వధువులకు పూస్తే మట్టెలు
• మండలంలోని నిరుపేదలు ఎవరైనా చనిపోతే 5000 ఆర్థిక సహాయం
• నిత్యం జనంలో ఉండే నాయకత్వం పార్టీలకు అతీతంగా అందరికీ సహాయం చేసే గుణం




**కొమురవెల్లి, జనవరి 9, (జనంసాక్షి):** కొమురవెల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బీఆర్ఆర్ ఫౌండేషన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. తేదీ 11. 12 రెండు రోజులు పోటీ నిర్వహించనున్నారు. పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 11,111 రెండవ బహుమతి 5, 555 నిర్ణయించారు. ఆర్గనైజర్స్‌గా దొడ్ల ప్రవీణ్, గజ్జ వెంకటేష్, వడ్డూరి రవి, లింగంపల్లి మధు, జంగపల్లి లక్ష్మణ్, మేక రాజేష్, ఆధ్వర్యంలో నిర్వహించబడును బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నిరుపేదలు ఉంటే నిరుపేద వధువులకు పుస్తెమట్టలు కావాలంటే పేదవారు చదువుకోలేని పరిస్థితుల్లో ఉంటే పిల్లలకు పుస్తకాలు ఫ్రీగా ఇప్పిస్తానని ఆర్థిక సాయం నాకు తోచినంత మాత్రం చేస్తానని పేదవారు ఎవరైనా పార్టీలకు అతీతంగా సహాయం చేస్తానని అన్నారు.

# బ్రహ్మోత్సవాలకు మాజీ మంత్రికి ఆహ్వానం



**వనపర్తి, జనవరి 09, (జనంసాక్షి):** పెద్దమందడి మండల పరిధిలోని జంగమాయపల్లి గ్రామ శివారులో గల కొమ్ములగట్టుపై వెలిసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాల్సిందిగా మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జనవరి 14వ తేదీ నుంచి 19వరకు జరుగుతాయని నిర్వాహకులు వెల్లడించారు. మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిని కూడా ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరు అవుతానని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, చిట్యాల రాము, పూజారి శ్రీనివాసులు, నరేష్ కుమార్, జంగమాయపల్లి గ్రామ పంచాయతి మాజీ వార్డ్ మెంబెర్స్ యాదగిరి, రాములు యాదవ్, అబ్బా కృష్ణయ్య, ఉందే కోటి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మహిళల విద్యా వికాసానికి ఫాతిమా షేక్ కృషి ఎనలేనిది

• మైనార్టీ గురుకులాల ఆర్ఎల్ సి కిరణ్మయి



**కల్వకుర్తి, జనవరి 9, (జనంసాక్షి):** మహిళల విద్యా వికాసానికి అభ్యున్నతికి సామాజిక అవరోధాలను అధిగమించి సావిత్రిబాయి పూలేతో పాటు విద్యాసంస్థలు నడిపిన ఆధునిక భారత మొదటి ముస్లీం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని విద్య వ్యవస్థ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎనలేనిదని మైనార్టీ గురుకులాల ఆర్ఎల్ సి కిరణ్మయి అన్నారు. గురువారం ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆర్ఎల్ సి కిరణ్మయి సిబ్బందితో కలిసి ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎల్ సి కిరణ్మయి మాట్లాడుతూ ఫాతిమా షేక్ సావిత్రిబాయి పూలే సహోపాధ్యాయి పూలే దంపతులతో కలిసి అసమానతలపై పోరాడిన దీశాలి అని అన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పాలిట ఫాతిమా షేక్ చదువుల తల్లి అని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. అంతకంటే ముందు పాఠశాలలో ఓ విద్యార్థిని వేసిన ఫాతిమా షేక్ వేషధారణ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయురాలకు చాలా బాగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ రూపరాణి, ఉపాధ్యాయురాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బిజెపి మండల, పట్టణ కమిటీల ఎన్నిక

• ఎన్నికల ఇచార్జి చింతల

**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 09, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో మండలాలు,పట్టణ అధ్యక్షుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా బిజెపి సంస్థాగత ఎన్నికల ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, సహాయ ఎన్నికల ఇంచార్జి గోవర్ధన్ గౌడ్‌తో కలిసి నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణ అధ్యక్షులను ప్రకటించారు. అధ్యక్షుల ఎంపిక సామాజిక వర్గాలకు పూర్తి సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని నారాయణపేట పట్టణ అధ్యక్షుడుగా పోషల్ వినోద్ కుమార్, మక్తల్ పట్టణ అధ్యక్షులుగా రాజశేఖర్ రెడ్డి, కోషిగి అధ్యక్షుడుగా పి.ప్రశాంత్‌లను ఎన్నికున్నట్లు ప్రకటించారు. అలాగే నారాయణపేట మండలం అధ్యక్షులుగా సి.ఎచ్.జ్యోతి, దామరిగిద్ద సంజీవ్ గౌడ్, మరికల్ ఎం.విష్ణు గోపాల్, ధన్వాడ శివరాజ్, కోయిల్ కొండ మధుసూదన్ రెడ్డి, మక్తల్ ప్రతాప్ రెడ్డి, మాగనూర్, కృష్ణ ఎన్.నర్సప్ప, ఆత్మకూర్ అశోక్ భూపాల్,



అమరిచింత మంగ లావణ్య,నర్వ అజిత్ సింహ రెడ్డి, మద్దూరు కమ్మరి శంకర్, దౌల్టాబాడ్ అశోక్ అధ్యక్షులుగా ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. పార్టీ పటిష్టత కోసం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా నరేష్ నాయక్ నియమాకం



**మిడ్జిల్, జనవరి 9, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ మిడ్జిల్ మండల అధ్యక్షుడిగా మర్లబాయి తండాకు చెందిన మెగావత్ నరేష్ నాయక్‌ను నియమించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ నా యొక్క సేవలను గుర్తించి నాపై నమ్మకంతో నాకు ఈ పదవిని కట్టబెట్టినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిరంతరం ప్రజల సమస్యల పైన పోరాడుతూ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



**కొమురవెల్లి, (జనంసాక్షి):** కొమురవెల్లి మండలంలోని అయినాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో తాజా మాజీ గ్రామ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించనున్నారు. తేదీ 15,16 రెండు రోజులు పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు జనగామ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఇన్విటేషన్ ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, రాజు ఉల్లంపల్లి స్వామి, కొమ్ము రాములు, ఏర్పుల గోపాల్, పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం

- శ్రీపురంలో భారీ ఏర్పాట్లు
- ఉత్తర ద్వార దర్శనచేసుకోనున్న ప్రముఖులు





**నాగర్ కర్నూల్, ఆర్సీ, జనవరి 9, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా శ్రీపురంలో కొలువైన శ్రీ గోదా సమేత రంగనాథ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలకు సర్వం సిద్ధమైంది. జిల్లాలోని అత్యంత పురాతన వైష్ణవ ఆలయాల్లో ఒకటైన శ్రీపురం శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి రోజైన శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల 30 నిమిషాలకు ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం కాబోతుంది. అంతకుముందే విశేష పూజలు, గరుడ పల్లకి సేవ ద్వారా స్వామివారు ఉత్తర ద్వారం వద్దకు చేరుకోనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కుమార్, జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్‌తో సహా అనేకమంది ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు, భక్తులు పెద్ద ఎత్తున శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకునేందుకు రానున్న నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఏడాదికి ఒకరోజు మాత్రమే తెరుచుకునే ఉత్తద్వారాన్ని రంగు రంగుల పూలతో అలంకరించారు. వేలాదిగా వచ్చే భక్తులకు సరఫరా చేసేందుకు ప్రసాదం సిద్ధం చేయనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు నిర్వహించారు.

## మరణించిన రైతులకు అంత్యక్రియ చార్జీలు చెల్లించాలి



**హుస్నాబాద్, జనవరి 09, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగి మరణించినపుడు అంత్యక్రియలకు చార్జీలు ఇచ్చినట్టుగా రైతు మరణిస్తే రైతుకు కూడా అంత్యక్రియల చార్జీలు ఇవ్వాలని హుస్నాబాద్ మండల ముది రాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పట్టా పాస్ బుక్ కలిగి ఉన్న ప్రతి రైతుకు సభ్యత్వం ఇచ్చి, ఏ కారణం చేతనైన రైతు మరణిస్తే ఆ సొసైటీ ద్వారా ఆ రైతు అంత్యక్రియలకు రైతు భీమాతో సంబంధం లేకుండా రూ. 20 వేల అంత్యక్రియల చార్జీలు ఇవ్వాలని పొన్నబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న బిజేపి పార్టీ జిల్లా అధ్యక్షులు నారాయణ



**ఖిల్లా ఘనపురం, 9 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని వెంకటం పల్లి గ్రామంలో గురువారం దివంగత నేత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బీహారి వాజ్ పాయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా స్థానిక బిజెపి మండల నాయకులు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ పాల్గొని క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అటల్ బిహారి వాచ్‌పై నిస్మరించుకుంటూ ఆయన శతదినోత్సవం శుభసందర్భంగా యూవత క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషమని చదువుతో పాటు ఆటలు ఆడటం కూడా ముఖ్యమే అని అన్నారు. గెలుపు ఓటమలు సమానంగా తీసుకోను కలసి మెలసి ఉండాలని యూవతకు సూచించారు. మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్, సురేందర్, ఎస్‌టి, మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖలీల్, ఓబీసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివ శంకర్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి డి.సత్య నారాయణ, మండల బిజెపి ఉపాధ్యక్షులు వెంకట రమణ, హేమంత్, భరత్, పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర కార్యదర్శిగా మాలి పటేల్ ప్రభు



**సదాశివాపేట, జనవరి 9, (జనంసాక్షి):** ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీలో సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయం కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభును రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. సదాశివపేట పట్టణంలో 1998 జూన్ 5వ తేదీన శాంతినికేతన్ విద్యాలయంను ప్రారంభించి 45 మంది విద్యార్థుల్లో ప్రారంభమైన పాఠశాల ఉన్నత పాఠశాల స్థాయికి ఎదిగి జిల్లాలో మంచి విద్యను అందించి ఉన్నత పాఠశాలగా శాంతినికేతన్‌ను తీర్చిదిద్దిన ఘనత మాలి పటేల్ ప్రభుదే.. సంగారెడ్డి జిల్లా ట్రస్మా నాయకులు పట్టణ, జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పదవిని ప్రకటించడం చాలా సంతోషకరం. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ ఇంతటి బాధ్యతలు నాపై అప్పగించిన గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పూసల లింగాగౌడ్‌కి, సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఆతోని రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతను సాధ్యమై నంత వరకు రాష్ట్ర కమిటీకి సంతృప్తి చెందేలా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ఉపయోగపడేలా పనిచేస్తానని తెలియజేశారు. ఎన్నికల సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సామాజిక చైతన్యంలో జర్నలిస్టుల పాత్రే కీలకం

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుకా అధ్యక్షుడు సందు యాదగిరి



**బిజినేపల్లి, జనవరి 9, (జనంసాక్షి):** సామాన్య జనంలో సామాజిక చైతన్యం కల్గించడంలో జర్నలిస్టుల పాత్రే కీలకమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుకా అధ్యక్షుడు నందు యాదగిరి అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన నూతన మండల కమిటి ఎన్నికలో పాల్గొని మాట్లాడారు. నూతన కమిటిని ఎన్నికల పరిశీలకుడు కొండకింది మాధవరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయమైన జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేయడంతో పాటు డబుల్ బెడ్రూం ఇండ్లు వెంటనే కేటాయించేలా ఒత్తిడి తీసుకరావాలని కో రారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకొని పది సంవత్సరాలైన జర్నలిస్టులకు మాత్రం ఏ ప్రభుత్వం న్యాయం చేయలేదని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించే మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లతో పాటు జర్నలిస్టులకు ప్రత్యేక కోటా ద్వారా డబుల్ బెడ్రూంలు మంజూరు చేసేలా పోరాటం చేసేందుకు జర్నలిస్టులంతా యూనియన్ లకు అతీతంగా ఏకతాటిపైకి రావాలని కోరారు. హెల్త్ కార్డులు అందకపోవడంతో చాలా మంది జర్నలిస్టు కుటుంబాలు ఆనారోగ్యం పాలై సరైన వైద్యం చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల నూతన అధ్యక్షుడిగా కరిగళ్ల సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా అల్లోజీ, గౌరవ అధ్యక్షుడిగా విజయ్, ఉపాధ్యక్షులుగా నరసింహ, సట్ల సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా జహంగీర్, సురేందర్ లను ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుక కమిటి సభ్యులు దర్వేష్, సాయిలు, మస్కూరి బంగారయ్య, మిద్దె బంగారయ్యలు ఉన్నారు.



## టిఎస్ యూటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**చారకొండ, జనవరి 9, (జనంసాక్షి):** టిఎస్ యూటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చారకొండలో, జిహెచ్ఎం భగవాన్ రెడ్డి గారిచే డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె. లింగమయ్య, ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి పి.నారాయణ మండల గౌరవ అధ్యక్షులు పి అంజయ్య, యాదగిరి, ప్రధాన కార్యదర్శి యం రాంబిక్షమయ్య, ఉపాధ్యాక్షులు వై. రామకృష్ణ, మాధవి, కృష్ణయ్య, రవీందర్ నాయకులు వెంకటేశ్వర్లు, మల్లీఖార్జున్, రాజేందర్ రెడ్డి, ఉమా రాణి, గీత, లలిత తుల్స్య, జగదీష్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన వాకర్స్ అసోసియేషన్



**గద్వాల నడిగడ్డ, జనవరి 9, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో గురువారం గద్వాల ఇండోర్ స్టేడియంలో ఉన్న సమస్యలతో ఇండోర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఇండోర్ స్టేడియంలో వాటర్‌కు సంబంధించిన విషయము, అదేవిధంగా చిన్న చిన్న రిపేర్లు, గ్రౌండ్ ఎగుడుదిగుడుగా ఉన్నదనీ, పరిశుభ్రతకు సంబంధించిన అంశము వాకర్స్‌కి త్రాగడానికి మంచినీరు, గ్రౌండ్‌లో నీరు బయటకు పోవడానికి డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయవలసిందిగా, ఓపెన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం వివిధ సమస్యల పైన ఎమ్మెల్యేకి ఇండోర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ తరపున వినతిపత్రం సమర్పించడం జరిగినదనీ తెలిపారు.

# ప్రజల అభిప్రాయాలు మాకెంతో విలువైనవి

• జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

**గద్వాల నడిగడ్డ, జనవరి 9, (జనంసాక్షి):** ఆయా సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు, సర్కిల్ కార్యాలయాలకు వచ్చే వారు పోలీస్ సేవల గురించి ఇచ్చే అభిప్రాయం మా కెంతో విలువైనవి అనీ, అందుతున్న సేవలు గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్, తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవడానికి డిజిపి ఆఫీసు నుండి నూతనంగా తయారుచేసిన క్యూఆర్ కోడ్‌ను గురువారము లాంఛనంగా ప్రారంభించగా అందుకు సంబంధించిన పోస్టర్స్‌ను జిల్లా ఎస్పి తన ఛాంబర్‌లో విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు, సర్కిల్ కార్యాలయాలు, డి .ఎస్పి ఆఫీసు, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు దారులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలనుకుంటున్నరో వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని



అన్నారు. ఈ క్యూ ఆర్ కోడ్ పోస్టర్లు ప్రతి పోలీస్ స్టేషన్‌లో, సర్కిల్ కార్యాలయాల్లో, డి .ఎస్పి ఆఫీసులో, ఐదు ప్రదేశాలలో రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ముందు బాగాన ప్రజలకు విజబుల్ ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అన్నారు.

**ప్రజలు వారి అభిప్రాయాలు ఫీడ్ బ్యాక్**

ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ఫైర్, ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు, పాస్ పోర్ట్ ధ్రువీకరణ ఇతర అంశములు ఈ అంశాలపై క్యూఆర్ కోడ్ (%https://qr.me-qr.com/aZMTxHDm%) స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలనీ, రేటింగ్ ఇవ్వవచ్చు జిల్లా ప్రజలు ఈ %ు=% కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి కోరారు. ఈ




కార్యక్రమంలో డి. ఎస్పి వై.మొగిలయ్య, ఎస్పి ఇనస్పెక్టర్ నాగేశ్వర రెడ్డి, గద్వాల్ సిఐ టి.శ్రీను, ఎస్పి ఎస్పై శ్రీనివాస్, డిసి ఆర్పీ ఎస్పై రజిత పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల బూటక మాటలు ఎవరు నమ్మరు

• కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్

**ఖిల్లా ఘనపురం, 9 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం బిఆర్ఎస్ నాయకుల అతి ఉత్సాహం గిరిజన రైతులను అన్యాయం చేసే మోరో కుట్రకు పలుపడుతున్నరాని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు రవి నాయక్ మాట్లాడుతూ, కర్నే తండా ముందరి తండా శివారులో 365 సర్వే నెంబర్లు ఉన్న భూమి గిరిజన రైతులు ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ భూమి ఓ ప్రవేట్ వ్యక్తుల పై రాజుల పేర్లపై ఉన్నది గత వందేళ్ల పై చిలుకు నుండి గిరిజనులు ఆ భూమి చుట్టు ఉన్న తండా వాసులు వ్యవసాయం చేసుకుంటూ వస్తున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వెంకట్రావు మాట్లాడుతూ టిఆర్ఎస్‌లో ఉన్న కొందరు నాయకుల కాలం చెల్లినట్లే ఉంది ప్రజలలో వారి పట్ల ప్రేమ అభిమానాలు కోల్పోతున్నారని తెలుసుకొని కాంగ్రెస్‌పై చెడు



ప్రచారులకు పూనుకున్నారు అని గత ప్రభుత్వంలో గిరిజన రైతులకు చేసిన మోసాలు చాలక పాదయాత్రల పేరుతో రాజకీయ లబ్ధి కోసం మాజీ టిఆర్ఎస్ మండల నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని వారి మాటలు ఎవరు నమ్మడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్, రామకృష్ణ రెడ్డి, వెంకట్రావు, రాజు నాయక్, మునుగాల బాబు, శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణయ్య, నవీన్, రములు నాయక్, యాదయ్య, పాల్గొన్నారు.

## జీవ శాస్త్రాన్ని ప్రయోగ పద్ధతిలో బోధిస్తే విద్యార్థులకు అర్థమవుతుంది

• ఎంఈఓ నరసింహ



**వీపనగండ్ల, జనవరి 9, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర పాఠ్యాంశాన్ని బోధించే ఉపాధ్యాయు లకు కాంప్లెక్స్‌లో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్య అధికారి నరసింహ మాట్లాడుతూ.. జీవశాస్త్ర పాఠ్యాంశాలను ప్రయోగాత్మక పద్ధతి ద్వారా బోధిస్తే విద్యార్థులకు సులువుగా అర్థమవుతుందని ఉపాధ్యాయులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ మాట్లాడుతూ.. ఉపా ధ్యాయులు ఎఫ్ఏ ఒకటి, ఎఫ్ఏ ద్వితీయ, ఎఫ్ఏ తృతీయ పరీక్షల్లో విద్యార్థుల ఫలితాలను, ఐఎఫ్ఎంఐఎస్, బేస్ లైన్, మిడ్ లైన్‌లో విద్యార్థులు సాధించిన మార్కులను తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో బోధన నిర్వహిస్తే మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని సలహా ఇచ్చారు. జీవశాస్త్ర పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థ మయ్యే విధంగా బోధిస్తే మూఢనమ్మకాలను దూరం చేయవచ్చని అన్నారు. మాందా పూర్ పాఠశాల ఉపాధ్యాయుడు మల్లయ్య జూనియర్ కళాశాల అధ్యా పకుడ గా ఎంపిక అయినందుకు సన్మానించారు.ఈ కార్యక్రమంలో టి.బి.ఎస్. ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి మల్లేష్ కుమార్, సి.ఆర్.పి వెంకటేష్, వివిధ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించి టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి

• బీఎస్పీ నారాయణ పేట జిల్లా బొదిగెలి శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 9, (జనంసాక్షి):** తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దైవ దర్శనానికి వెళ్తే కనీస భద్రత కల్పించకుండా భక్తుల ప్రాణాలు తీస్తారా? అంటూ ప్రశ్నించారు. టీటీడీ అధికారుల నిర్లక్ష్యంతోనే స్వామి వారి భక్తులు మరణించారని, దీనికి టీటీడీ చైర్మన్ గారే పూర్తి బాధ్యత వహించాలన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా చెల్లించి, టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పాలక మండలి మొత్తం ఉత్తుత్తి ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తూ సామాన్య భక్తుల కోసం కనీస భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమ య్యారని ఆరోపించారు. మరో సారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సన్మానించిన ముస్లిం మత పెద్దలు



**మఖ్తల్, జనవరి 09, (జనంసాక్షి):** మక్తల్ పట్టణములోని మస్జీద్ షేక్ చాంద్ ఫైజుల్ ఉల్ ఉలూంలో మత పెద్దలు మౌలానా అలీం కౌసర్, నాసిర్ బిన్ కలది ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షాలం, మొహమ్మద్ ఫయాజ్‌లకు ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మైనారిటీలకు రెండు డైరెక్టర్ పోస్టులు ఇవ్వడం పై ధన్యవాదలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డైరెక్టర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు టైలర్ జమీర్, కోఆప్షన్ సభ్యులు శంషొద్దిన్, మెకానిక్ బారీ, తాహేర్, హాసన్, ఖురోషి హనీఫ్, జీలాని, కమిటీ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేట పట్టణ బిజెపి అధ్యక్షులుగా పోషల్ వినోద్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 9, (జనంసాక్షి):** నారాయణ పేట పట్టం బిజెపి అధ్యక్షులుగా పోషల్ వినోద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు ముందు ఎబివిపి కార్యకర్తగా బిజెపి యువ మోర్చ కాయకుడిగా, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశానని తెలిపారు. తన సామర్థ్యాన్ని గుర్తించి పట్టణ బిజెపి అధ్యక్షులుగా ఎన్నికు న్నందుకు గర్వంగా ఉందని అన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టణంలో బిజెపిని పటిష్టం చేసి రానున్న మున్సి పాలిటీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసింది అందరి సహకారంతో కృషి చేస్తానని అన్నారు. తనను పట్టణ అధ్యక్షులుగా ఎన్నికున్న కార్య కర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## ముఖ్యమంత్రిని సన్మానించిన సురేందర్ గౌడ్



**పెబ్బేరు, జనవరి 9, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ సన్మానించారు. పెబ్బేరు మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్ ఈ అవకాశాన్ని స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి అందించారని హర్షం వ్యక్తంచేశారు.

## తిరుమలలో తొక్కిసలాట దురదృష్టకరం

• మృతులకు ప్రగాఢ సంతాపం • మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద తొక్కిసలాటలు చోటు చేసుకున్న ఘటనలో ఆరుగురు మృతి చెందడం దురదుష్టకరమని నారాయణపే మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మృతులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.భగవంతుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు దుర్మరణం పాలవడం దురదృష్టకరం క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖను కోరారు. క్షతగాత్రుల్లో ప్రాంతాల వారికి సహరించే విధంగా వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలని అలాగే ఆలయ ఈవో చైర్మన్లు వారిని పరామర్శించి మనోధైర్యం ఇచ్చే బాధ్యతలు టీటీడీ పాలక మండలి తీసుకోవాలనీ కోరారు.

## 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి డబ్బులు తిరిగి పొందండి

• ఎస్సై రాణి




**వీపనగండ్ల, జనవరి 9, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధి లోని గ్రామాల ప్రజలు, రైతులు ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలన డబ్బు లు పోగొట్టుకున్నట్లు అయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ చరవాణి సంఖ్యకు ఫోన్ చేయాలని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ సంప్రదించి ఫిర్యాదు చేసినట్లయితే డబ్బులు తిరిగి పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు మీ చరవాణి నెంబర్ కు ఫోన్ చేసి ఇన్కమ్ టాక్స్ కార్యాలయ అధికారులం అని, జడ్జి అని మోసపూరితమైన ఫోన్లు చేసి భయపెట్టి మీ దగ్గర నుండి డబ్బులు తీసుకునే అవకాశం ఉందని, మీ చరవాణి కి ఓటిపి వచ్చిన ఓటీపీ లేదా లింకును చెప్పమని అడుగుతే ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని తెలిపారు. ఒకవేళ అనుకోకుండా సైబర్ నేరగాళ్లకు మీరు సమా చారం ఇచ్చిన మీ బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు డ్రా చేసుకు న్నట్లు అయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే మీ డబ్బులను మీరు తిరిగి పొందవచ్చని తెలిపారు.

## ట్రైనీ కలెక్టర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మాగనూర్, జనవరి 9, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమ నరులను గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, నాయకులు వాకిటి శ్రీనివాస్, మాజి సర్పంచ్ రాజు, మండల యువజన అధ్యక్షులు దండు ఆనంద్‌లు ఘనంగా సన్మానించారు. ట్రైని కలెక్టర్ గరిమా నరుల నెల రోజుల పాటు మండల ఇంచార్జ్ తహసిల్దార్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఏ దీపక్ ప్రజ్ఞ జన్మదిన వేడుకలు



**మానవపాడు, జనవరి 9, (జనంసాక్షి):** రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు కేఎంఎస్ శ్రావణ్ కుమార్ రాయల్ ప్రోత్సాహంతో.. జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని. మానవపాడు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఏ దీపక్ ప్రజ్ఞ జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం పండ్లు, పాలు, బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగిందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాశపోగు శేఖర్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుండుకూర శీను, ప్రజా సంఘాల నాయకులు అయ్యన్న, మాలిక్ భాష, రాముడు, కేశవులు, నరసింహులు, నవీన్, వెంకటేష్, పెద్ద అందాలపాడు నాగరాజు, విశ్వతేజ, రంజిత్ కుమార్, సుమంత్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలి

• ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు



**మక్తల్, జనవరి 09, (జనంసాక్షి):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఉట్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాల గురించి, అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాల తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణంరాజు మాట్లాడుతూ ఉట్కూరు మండల పరిధిలో మహిళల, ఆడపిల్లల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని అన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని అన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు విద్యార్థులు సూచించాలని, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి

• బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ సాగర్




**మక్తల్, జనవరి 09, (జనంసాక్షి):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన ఈనెల 7వ తేదీన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలాగా, రౌడీల్లా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని బిజెవైఎం మక్తల్ శాఖ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ సాగర్ మాట్లాడుతూ ఇది పిరికిపిందల చర్య అని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ప్రజల దృష్టిని మరల్చడానికే ఇటువంటి దాడులకు పాల్పడి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో పార్టీ నాయకుల వ్యవహార శైలి నచ్చకపోతే ప్రజాస్వామ్యంలో నిరసనలతో వారి వైఖరి తెలియజేయాలి గాని ఇలా దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన గుండాలను శిక్షించాలని ఎలాంటి దాడులకు పాల్పడని బిజెపి నాయకులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పీ.కే.నరసింహ, రాజాగౌడ్, బ్యాటరీ రాజు, ఆంజనేయులు, రామకృష్ణ, దండు శీను, ఆనంద్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి మహిళ సీనియర్ ఖోఖో క్రీడలకు కోచ్ పిడి బి.రూప ఎంపిక

**మక్తల్, జనవరి 09, (జనంసాక్షి):** గత డిసెంబర్ 19వ తేదీన కల్వకుర్తి పట్టణంలో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి సీనియర్ మహిళల ఖోఖో ఎంపికలో మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శశిరేఖ, గుర్లపల్లి గ్రామానికి చెందిన అనిత పాల్గొన్నారని కర్ని పాఠశాల పిడి, కోచ్ బి.రూప తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖోఖో క్రీడల్లో క్రీడా మెలకువలను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 2వ నుండి 8వ తేదీ వరకు కల్వకుర్తి పట్టణంలో జరిగిన ఖోఖో క్యాంపులో మెరుగైన శిక్షణ పొంది, ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు వరంగల్ గీసుకొండలో జరుగు రాష్ట్రస్థాయి 57వ సీనియర్ ఖోఖో మహిళా క్రీడల్లో పాల్గొంటున్నారని తెలిపారు. పిడి బి.రూపను రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి అఫీషియల్‌గా నియమించి, రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలను ఆడించుటకు సమాచారమిచ్చినట్లు బి.రూప తెలిపారు. రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ ఖో ఖో క్రీడలకు ఎంపికైన శశిరేఖను, అనితను, అఫీషియల్‌గా ఎంపికైన పిడి బి.రూపను రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర మార్క్ పేడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, కృష్ణమూర్తి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఒబేదుల్లా కొత్వాల్, విలియం, ఉపాధ్యక్షులు బి.గోపాలం, బాలరాజయ్య, డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, కర్ని పాఠశాల హెచ్ఎం వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

• ఎస్సై గాయత్రి



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 09, (జనంసాక్షి):** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలనీ ఎస్సై గాయత్రి అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గాయత్రి మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలావరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు అని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియ మాలు పాటించి సురక్షితంగా తమ గమనస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఆంజనేయులు, ఎచ్‌సి నారాయణ, పిసిలు హన్మంతు, సంతోష్, శ్రీనివాసులు, వాహ నదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

• బిరుబేనా పర్వీన్



**మాగనూర్, జనవరి 9, (జనంసాక్షి):** ప్రతి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలనీ ఎఎంవిఐ రుబేనా పర్వీన్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలావరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచు కొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమా దాలను నివారించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమనస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఎస్సై అశోక్ బాబు, జిహెచ్ఎం ముర ళీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు రాఘవేంద్ర చారి పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ మహిళా ఆత్మహత్య



**ఖిల్లా ఘనపురం, 9 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని ఆగారం గ్రామానికి చెందిన లావణ్య (22) అనారోగ్యంతో బాధప డుతూ మనస్థాపంచింది ఆత్మహత్య చేసుకున్న సంఘటన హైదరాబాదులోని గాజుల రామవరం చోటు చేసుకుంది. వివరాలకు వెళితే ఆగారం గ్రామ నివాసులైన శేఖర్ గౌడ్, జయలక్ష్మిల మూడవ కుమార్తె లావణ్యతో కలసి హైదరాబాద్‌లోని గాజుల రామవరంలో ఓ అద్దె ఇంట్లో ఉంటు వాచ్ మాన్‌గా పనిచేస్తున్నారు. ఇదివరకే లావణ్యకు వివాహం అయి ఐదు సంవత్సరాలు అయ్యింది. కాని ముడు సంవత్సరాల క్రితం కుటుంబ కలహాలతో విడాకులు తీసుకున్నారు. అప్పటి నుండి తల్లి తండ్రులతో కలసి ఉంటుంది. కొన్ని నెలలాగా అనారోగ్యంతో బాధపడుతూ వస్తుంది బుధవారం సాయంత్రం తీవ్ర మనస్థాపం చెంది తల్లి తండ్రి రోజువారీ పనులకు వెళ్ళటంతో ఎవ్వరు లేని సమయంలో వారు ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది కుటుంబసభ్యులు తెలిపారు. గురువారం ఆగారంలోనే అంతక్రియలు పూర్తి చేశారు. ఏది ఏమైనా క్షేనిక ఆవేశంలో తీసుకున్న నిర్ణయం పట్ల కుటుంబ సభ్యుల అర్థ నాదాలు పలువురులను కంట తడి పెట్టిస్తున్నది.

## గణేష్ జన్మదిన సందర్భంగా అంగన్వాడి సెంటర్లో విద్యార్థులకు పలకలపంపిణీ



**శ్రీరంగాపూర్, జనవరి 9, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామంలో ఆ గ్రామానికి చెందిన గణేష్ జన్మదిన సందర్భం గా అంగన్వాడీ స్కూల్లో పిల్లలకు కేక్ కటింగ్ తోపాటు పలుకులు పంపిణీ చేయడం జరిగినది. పుట్టినరోజు పెళ్లిరోజులు జరుపుకునేవారు ఎన్నో డబ్బులు ఖర్చు చేసే విధానం వల్ల డబ్బు అనవసరంగా వృధా కావడం జరుగుతుంది. అలాంటి పుట్టినరోజులు పెళ్లి రోజులు ఇలాంటివి వృద్ధాశ్రయాలు అంగన్వాడి స్కూల్ పాఠశాలలకు పిల్లలకు అవసరమైనటువంటి వాటిని వృద్ధులకు విద్యార్థులకు పంపిణీ చేయడం వల్ల విద్యార్థులు వాటిని ఉపయోగించుకోవడం మంచి భవిష్యత్తు అందించిన వాళ్ళము అవుతామని గణేష్ అన్నారు. ఈ కార్యక్రమం గణేష్ రాజు కుమార్ లక్ష్మణ్ మధు పాల్గొనడం జరిగినది.



## రైతు భరోసాపై బిఆర్ఎస్ నిరసన

**మాగనూర్, జనవరి 9, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాపై మాట తప్పడాన్ని నిరసిస్తూ మాగనూర్, కృష్ణ ఉమ్మడి మండలం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రైతు భరోసా పథకం కింద ఎకరానికి 15000, వ్యవసాయం లేని కూలీలకు 12000 ఇస్తామని మాటిచ్చి మాటతప్పడం రైతులను మోసం చేసి గద్దెనెక్కారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రుణమాఫి పథకం అమలు రైతులందరికీ మాఫీ చేయకుండా అసంపూర్తిగానె ముగించి సంబరాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. రైతు భరోసా కింద షరతులు లేకుండా ఎకరాకు 15 వేల పట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ ఇంచార్జ్ తహశీల్దార్ గరీమ నరులకు కువినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివరాజ్ పాటిల్, శివప్ప, రామకృష్ణ దని, తాయప్ప తిప్పయ్య పల్లె మారెప్ప, లక్ష్మణ్, అశోక్ గౌడ్, సుల్తాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు వారధిగా ఉండాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, 9 జనవరి, (జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నారాయణ పేట ఆధ్వర్యంలో 2025కు సంబంధించిన నూతన క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఆర్‌డిఓ.రాంచందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఉద్యోగి సంతోషంగా పని చేయాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టిజిఆర్ఎస్ ఏ అధ్యక్షుడు చింత రవి కార్యదర్శులు ఎం.శ్రీకాంత్ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టివీ బహుకరణ

• ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

**పాపన్నపేట, జనవరి 09, (జనంసాక్షి):** పాపన్నపేట మండల పరిధిలోని నర్సింగరావుపల్లి ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు సంధ్యారాణికు వీడ్కోలు సన్మానం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంధ్యారాణి పాఠశాలకు టివీనీ బహుకరించారు. కాగా పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు అజయ్ కుమార్, మౌనిక విద్యార్థులకి వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈవో ప్రతాపరెడ్డి, కుర్తివాడ, పాపన్నపేట మండల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, సిఆర్పీ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.




## తిరుపతి తొక్కిసలాటకు కారణం అయిన వారిపై చర్యలు తీసుకోవాలి



**మక్తల్, జనవరి 09, (జనంసాక్షి):** తిరుపతిలో వైకుంఠద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటకు కారకులైన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని బిజ్వార్ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి భజన మండలి సభ్యులు హెచ్. నర్సింహా డిమాండ్ చేశారు. తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మరణించడం బాధాకరం, దురదృష్టకరం అని అన్నారు. మరణించిన భక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందిం చాలని ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. తొక్కిసలాటలో మరణించిన భక్తుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా సరిఅయిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

## ఆరోగ్య కేంద్రంలో ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఏ దీపక్ ప్రజ్ఞ జన్మదిన వేడుకలు



**మానవపాడు, జనవరి 9, (జనంసాక్షి):** ఏసిసి కార్యదర్శి, చత్తీస్గడ్ ఇన్చార్జివర్యులు, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, జోగులాంబ గద్వాల జిల్లా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఏ దీపక్ ప్రజ్ఞ పుట్టినరోజు సందర్భంగా, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని ఈ సందర్భంగా మానవపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ వార్డ్‌లో, పిల్లల వార్డులో పాలు, బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ నాయుడు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యు వెంకటన్న, యు శేఖర్, యు మల్లేష్. జే ప్రభాకర్, యువజన కాంగ్రెస్ నాయకుడు పరమేష్ నాయుడు, సుధాకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సేంద్రియ వ్యవసాయం అవగాహన ర్యాలీ



**మద్దూరు, జనవరి 9, (జనంసాక్షి):** మద్దూరు మండల కేంద్రంలోని విశ్వభారతి హై స్కూల్ విద్యార్థులు సేంద్రియ వ్యవసాయం గురించి ప్రజల అవగాహన కోసం గురువారం రోజు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా రైతే రాజు, రైతు లేనిదే దేశం లేదు, ప్రతి రైతు గర్వంగా ఉండేలా చూద్దాం అంటూ నినాదాలు చేశారు. సేంద్రియ వ్యవసాయం ఆర్గానిక్ ఫార్మింగ్ గురించి రైతులను చైతన్యం చేయడం. సేంద్రియ వ్యవసాయం ద్వారా పండిన పంటల నుండి వచ్చిన ఆహారం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని, ముఖ్యంగా ప్రాంతీయంగా లభించే వనరులతో వ్యవసాయం చేయుటకు అధిక ప్రాధాన్యంతనిస్తూ, హానికర రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని విస్మరిస్తూ యాంత్రిక పద్ధతితో వ్యవసాయం చేయుటకు అవకాశం కల్పిస్తుంది. ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం ద్వారా పంటలు పండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే తిరుపతిరెడ్డి, ప్రిన్సిపల్ పి జైపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కే జ్యోతి రెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



మల్దకల్, జనవరి 9, (జనంసాక్షి): హైదరాబాద్ ఉప్పల్ బీజెపి పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి చరిత్ర పుస్తకం శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు నీలిపల్లి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

- బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము



వనపర్తి, జనవరి 09, (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తారన్న భయంతో తమను ముందస్తుగా అరెస్టు చేస్తున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము విమర్శించారు. వనపర్తిలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటిస్తున్న సందర్భంగా బీజేపీ శ్రేణులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు. వనపర్తి అభివృద్ధికి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నుంచి ఎన్ని నిధులు తెచ్చావో ప్రజలకు వివరించాలని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని డిమాండ్ చేశారు. నెలకోసారి మంత్రులను తెచ్చి హడావిడి చేయడమే తప్పా ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. వనపర్తిలో హిందువులకు స్మశాన వాటిక, వనపర్తిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని, పాలిటెక్నిక్‌కి అపురూపంగా మారుస్తానని, వెయ్యి పడకల ఆసుపత్రికి కట్టిస్తానని ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. తనతో పాటు తమ పార్టీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొమ్ము సామెల్, బాబురావు,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, రాయిగడ్డ రఘు వెంకటస్వామి ముందస్తు అరెస్టు చేశారని బచ్చు రాము వెల్లడించారు.

## జర్నలిస్టు కాలనీలో క్రికెట్ పోటీలు ప్రారంభం



పెబ్బేరు, జనవరి 9, (జనంసాక్షి): పెబ్బేర్ పురపాలక పరిధిలోని జర్నలిస్టు కాలనీలో గురువారం క్రికెట్ పోటీలను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మూడో వార్డ్ కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. మూడు రోజులపాటు కొనసాగే క్రికెట్ పోటీలు ఆసక్తికరంగా కొనసాగుతాయి. సంక్రాంతి పర్వదినం చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది బీసీ కాలనీ లీగల్ ప్రీమియర్ క్రికెట్ పోటీలను ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. జర్నలిస్టు కాలనీ వెనకాల మైదానాన్ని చదును చేసుకొని క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చడంతో క్రీడలు కొనసాగుతున్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం

- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు.
- కొత్తవారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలి.
- కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం.
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి క్రైమ్, జనవరి 09, (జనంసాక్షి): సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయం లో వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశా రు. సంక్రాంతికి ఊర్లెళ్లే వారికి పోలీసుల సూచ నలు దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చి రునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరా లను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది. వన పర్తి జిల్లాలో పోలీసులు సీఎస్‌ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీలను ఇన్‌స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజ లు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచి ది. సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛం దంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబా టులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా వనపర్తి పోలీసు వాట్సాప్ నెంబర్ 6303923200కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేట జిల్లా బ్యూరో,జనవరి 09, (జనంసాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలో గల బీసీ కాలనీ అంగన్ వాడీ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారుల విద్యా ప్రమాణాల నైపుణ్యాన్ని ఆమె పరిశీలించారు. కేంద్రంలో అంగన్ వాడీ టీచర్ బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యను పర్యవేక్షించారు. కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం (పాలు, గుడ్లు, బాలామృతం) గురించి ఆరా తీశారు. పాలు, గుడ్లు నాణ్యతగా ఉంటు న్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.శ్యామ్ మ్యామ్ పిల్లల వివరాలను అడిగారు.కేంద్రంలో చిన్నారులకు అందుబాటులో ఉన్న బోధనా పరికరాలను చూశారు. పిల్లలను కింద కాకుండా కుర్చీలలో కూర్చోబెట్టాలని, ఎంతమంది చిన్నారులకు ఎన్ని కుర్చీలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే సమకూర్చాలని డీ డబ్ల్యు ఓ జయకు సూచించారు. జిల్లాలో కంటైనర్‌లో కొనసాగు తున్న అంగన్ వాడీ కేంద్రాలు ఇది కాకుండా ఇంకా ఎక్కడ ఉన్నాయని డబ్ల్యు ఓ జయను ప్రశ్నించగా బీసీ కాలనీతో పాటు జిల్లాలోని నర్వ మండలం యాంకి గ్రామంలో మరొకటి ఉందని తెలిపారు. కానీ కంటైనర్‌లో కేంద్రాన్ని కొనసాగించడం చాలా ఇబ్బందిగా ఉంటుందని జయ కలెక్టర్‌కు విన్నవించారు.

## బాలికలు అప్రమత్తంగా ఉండాలి

అచ్చంపేట, జనవరి 9, (జనంసాక్షి): బాలికలో అప్రమత్తంగా ఉండాలని ఎవ రైనా వేధించిన అసభ్యంగా మాట్లాడిన వెంటనే షీ టీంకు ఫిర్యాదు చేయాలని అట్టి వారిపై తగు చర్యలు తీసుకుంటామని సీ టీం హెడ్ కానిస్టేబుల్ పద్మ తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఎవరు ఎలాంటి వికృత చర్యలకు పాల్పడిన హింసించిన అనవసరంగా స్పర్శించిన వారిపై నేరుగా గాని ఫోన్ ద్వారా గాని మాకు సమాచారం తెలి యజేసినట్లయితే వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని దీనికి ఎవరు భయపడాల్సిన అవసరం లేదని మీ పేరు కూడా రహస్యంగా ఉంచబడుతుం దని తెలియజేశారు ఒక చిన్న పిర్యాదు ద్వారా మీరు మిమ్మల్ని రక్షించుకున్న వారు అవుతారని మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీం కానిస్టేబుల్ వెంకటేష్ ఉపాధ్యాయులు తుకారాం రాములు బలరాం సూర్యనారాయణ శంకరయ్య రవి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు కరువు

- సంక్రాంతి తర్వాత జీతాలు వస్తాయంటున్న ఎంపీడీవో

మానవపాడు, జనవరి 9, (జనంసాక్షి): గత నాలుగు నెలలుగా జీతాలు అందకా ఇబ్బంది పడుతున్నామని జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని జల్లాపురం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు దేవరాజు, దేవన్న, నాగన్న, లక్ష్మన్న, గురువారం పేర్కొన్నారు. జీతాలు రాని కారణంగా తమ కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయని, తిండికి, గింజలు కొనేందుకు ఇబ్బంది అవుతుందని వారు తెలిపారు. జిల్లా, మండల అధికారులు స్పందించి వెంటనే, తమ జీతాలు విడుదల చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా జనం సాక్షి దినపత్రిక మానవపాడు ఎంపీడీవో భాస్కర్ ని సంప్రదించగా, ఇట్టి విషయమును పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పెండింగ్‌లో ఉన్న జీతాలు అన్ని గ్రామ పంచాయతీ ద్వారానే సంక్రాంతి పండుగ తర్వాత వీరికి జీతాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరియు రాబోయే రోజుల్లో పారిశుద్ధ్య కార్మికుల జీతాలన్నీ రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా వారి అకౌంట్లోకి జమ చేస్తుందని ఈ సందర్భంగా ఎంపీడీఓ వివరణ ఇచ్చారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా నీలిపల్లి తిరుపతిరెడ్డి



మల్దకల్, జనవరి 9, (జనంసాక్షి): జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం బిజెపి మండల అధ్యక్షుడిగా నీలిపల్లి గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డిని నియమించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ ఎస్ ప్రభాకర్, జిల్లాసంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి విద్యాసాగర్ రెడ్డి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం తీసుకున్నారు. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధరెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామాంజనేయులు, బండల వెంకట్రాములు, మిర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, దాసు, పాల్వాయి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దు

• కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్



**ఖిల్లా ఘనపురం, 9 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని ముందరి తండా బిఆర్ఎస్ మాజీ మండల ప్రజా ప్రతి నిధులు స్పృహ కోల్పోయి నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ గిరిజన రైతులను అవహేళన చేసే విదంగా వారి ప్రవర్తన ఉందని మాజీ సర్పంచ్ రాజు నాయక్ గురువారం తనా నివాసంలో ఏర్పాటు చేసినా విలేకరుల సమావేశంలో అన్నారు. అనంతరం మాటాడుతూ మా గ్రామ పంచాయతీకి చెందిన రైతులకు రాజా గార్ల భూమిని ఎన్నో సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూన్నారు. ఈ రాజు వాళ్ళ కొన్ని ఎక రాల భూమిని గిరిజనులు మైనా మేము సాగు చే స్తూ జీవనం సాగిస్తూ వస్తున్నాం, కాని కొందరు బి ఆర్ఎస్ గిరిజన నాయకులు కాంగ్రెస్ పార్టీపై విషం చెమ్మే ప్రయత్నం చేస్తున్నారు. ఈ భూమి సం బంధించి గతా ప్రభుత్వంలో ఉన్న వ్యక్తి మాజీ ఎం పిపి దృష్టికి పాలు మార్లు ఈ భూమి విషయమై అ తని దగ్గర మాట్లాడిన ప్రయోజనం లేకపోయింది అప్పటి వ్యవసాయా మంత్రికి కూడా ఎన్నోసార్లు మా మోరా విన్నవించం మాపై దృష్టి పెట్టలేదు కదా కనీసం గౌరవం కూడా ఇవ్వలేదు మా గిరిజ నులకు న్యాయం చెయ్యలేదు నామా మాత్రంగా అదికారులకు చెప్పి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. శాసన సభ్యులు మేఘా రెడ్డికి ఇట్టి విషయం తెలపడం జరిగింది. కర్నెతండా, ముందరి తండా వెంకీ తండా, లట్టుపల్లి తండా, మిత్య తండా, వాసులందరికి ప్రస్తుతం పొజిషన్‌లో ఉన్న ప్రతి గిరిజన రైతులకు ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఈ భూముల యజమానులను నేరుగా కలసి సమస్య పరిష్కారని అన్ని విధాలాగా కృషి చేస్తానని మేఘా రెడ్డి మాట ఇవ్వడం జరిగింది అని రాజు నాయక్ అన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోండి

• ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



**గద్వాల నడిగడ్డ, జనవరి 9, (జనంసాక్షి):** ప్రాణాలను రక్షణ కవచం లాంటి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని వాహనవారులను గద్వాల ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు అన్నారు. గురువారం ఇటిక్యాల మండలం కోదండపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పూటన్ దొడ్డి గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక ఎస్ఐ స్వాతితో కలిసి గ్రామ ప్రజలకు, వాహన దారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలలో వాహనదారులు అధిక సంఖ్యలో మృతి చెందుతున్నారన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలను నడపడం నేరమని దీనిని అతిక్రమిస్తే 10వేల రూపాయల జరిమానా తప్పదని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు ప్రజలంతా రహదారి భద్రత పాటించాలని సూచించారు. విద్యార్థులు వేగ నియంత్రణతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాల నివారణ జరుగుతుందన్నారు. వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ట్రాఫిక్ సిబ్బంది శివ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదలకు ఆర్థిక భరోసా

• జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి



**జోగిపేట, జనవరి 09, (జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని, వీటి ద్వారా అందించే ఆర్థిక సాయం పేదింటి పెళ్లిలకు తోడ్పాటుగా నిలుస్తుందని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం జోగిపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. రూ. 50.58 లక్షల విలువచేసే 50 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాలకు దరఖాస్తులు చేసుకొని లబ్ధి పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తాదన్నారు. కళ్యాణ లక్ష్మికి సంబంధించి 41 చెక్కులు, షాది ముబారక్ సంబంధించి 9 చెక్కులను అందజేశారు. అందోల్ తహసిల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తాసిల్దార్ మధుకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు డాకూరి శివశంకర్, కోరబోయిన నాగరాజు, చందర్ నాయక్, నాయకులు డాకూరి నాగరాజ్, బీజేపీ నాయకులు వెంకటేశం పాల్గొన్నారు.

## స్నేహ కోళ్ల షెడ్లతో.. ప్రాణాలకు ముప్పు

• బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**పెబ్బేరు, జనవరి 9, (జనంసాక్షి):** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ ఫామ్‌ను వెంటనే మూసివేయాలని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఆ గ్రామ సమీపంలో ఉన్న స్నేహ చికెన్ ఫామ్‌ను ఖరారు సందర్శించారు. స్నేహ కోళ్ల ఫారం సిబ్బంది బీసీ సంఘం నాయకులనులోనికి అనుమతి ఇవ్వకపోవడంతో అదే ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ, కోళ్ల ఫారం నుండి వస్తున్న దుర్వాసనను ప్రజలు భరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయస్సు పైపడ్డ వారికి ఊపిరి ఆడక వనపర్తి కెళ్ళి చికిత్సలు పొందినట్లు గ్రామస్తులు చెబుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి వెంకటన్న గౌడ్ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, నాయకులు అంజి సాగర్, గుర్రం రాఘవేందర్ గౌడ్, మహేందర్ నాయుడు, దేవర శివ, జితేందర్, గ్రామస్తులు ఎల్లారెడ్డి, విజయ్, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఎంతో మేలు

• వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి



**వెల్దుర్తి, జనవరి 9, (జనంసాక్షి):** అత్యవసర సమయంలో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని వెల్దుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని కుకునూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డితో కలిసి ఆయన లబ్ధిదారులకు అందజేశారు. మాట్లాడుతూ నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ అని అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అంగడిపేట సుధాకర్ గౌడ్, నాయకులు నరసింహారెడ్డి, హనుమేసా వెంకటరెడ్డి శేఖర్, తలారి మల్లేశం, పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**వీపనగండ్ల, జనవరి 9, (జనంసాక్షి):** ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు కిషోర్, ఎండి మహబూబ్ సాని, ఎండి అహ్మద్‌పా, కే వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జట్ల నమోదు కోసం ఈనెల 12వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. కబడ్డీ జట్ల క్రీడాకారులు నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 15,000/-ద్వితీయ బహుమతి 10,000/- తృతీయ బహుమతి 5000/- రూపాయలు అని తెలిపారు. క్రీడలు జనవరి 13,14న నిర్వహిస్తామని అన్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి, జనవరి 09, (జనంసాక్షి):** అనారోగ్యాలకు గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పలువురుని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం పరామర్శించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు మెట్ పల్లికి చెందిన లాలు నాయక్ బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ హైదరాబాద్ సిటీ న్యూరో సెంటర్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం స్థానిక కౌన్సిలర్ కంచె రవి ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి ఆ హాస్పిటల్‌కు వెళ్ళి పరామర్శించారు. అదే విధంగా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన శ్రీధర్ గౌడ్‌ను కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులు వంశీ కృష్ణతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## వాజ్ పాయ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు



**హుస్నాబాద్, జనవరి 09, (జనంసాక్షి):** హుస్నాబాద్ పట్టణంలోని మీనీ స్టేడియంలో వాజ్ పాయ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మై భారత్ ఎన్వైకే సిద్ధిపేట సహకారంతో గురువారం తాలుకా స్థాయి క్రీడలు వాలీబాల్, షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. కబడ్డీ (ఫీమేల్)లో ఫైనల్ మ్యాచ్లో మోడల్ స్కూల్ వర్సెస్ మైనారిటీ స్కూల్ జట్టు తలపడగా మైనారిటీ స్కూల్ విజయం సాధించింది. షటిల్ డబుల్స్ గంగిశెట్టి అఖిల్, శ్రీకార్ వర్సెస్ జాల శ్రీసాయి, ప్రేమ్ సాయి ఫైనల్ మ్యాచ్లో తలపడగా గంగిశెట్టి అఖిల్ , శ్రీకార్ విజయం సాధించారు. వాలీబాల్ హుస్నాబాద్ టీం వర్సెస్ గోవర్ధన గిరి టీం ఫైనల్ మ్యాచ్లో తలపడగా గోవర్ధన గిరి టీం విజయం సాధించింది. నేడు ఉదయం రన్నింగ్ (400) మీటర్స్ పోటీలు, బహుమతులు బహుకరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. గెలిపొందిన జట్లకు బత్తుల శంకర్ బాబు, చిట్టి గోపాల్ రెడ్డి, యూత్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి గోపాల్ రెడ్డి, వాజపేయి యూత్ అసోసియేషన్ సభ్యులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, ఎగ్గోజు నవీన్, ప్రతాపగిరి రామ్, ఇటిక్యాల కుమారస్వామి, ఎర్రబెల్లి ప్రశాంత్, మల్లం ప్రశాంత్, విశ్వనాథుల యాదగిరి, బీసా శ్రీకాంత్, ఎంపైర్లు జాల శ్రీనివాస్, కవ్వ శ్రావణ్ రెడ్డి, నర్సింగోజు విజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న దర్గా ఉర్సు ఉత్సవాలు



**చిన్నశంకరంపేట, జనవరి 9, (జనంసాక్షి):** శంకరంపేట మండలం లోని అంబాజీపేట గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే పెద్ద గుట్టకి చెందిన సయ్యద్ సదుల్లా హుస్సేనీ బాబా దర్గా వద్ద ఈ నెల 11 శని వారం రోజు ఊరుస్ పండగ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యు లు తెలియజేశారు. కులమతాలకతీతంగా ప్రజలు పాల్గొని పండగ ఉరస్ పండగ. దర్గా నెలకొల్పి విజయవంతంగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని 51 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

**కోహెడ, జనవరి 09, (జనంసాక్షి):** మండలములోని నాగసము ద్రాల గ్రామ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి నుండి 10వ తరగతిలో ఖాళీల సీట్లకు సంబంధించి అడ్మిషన్ నోటి ఫికేషన్ విడుదల చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్లో అడ్మిషన్ కోసం జనవరి 6 నుండి 28 వరకు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోవాలని ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే ఓసిలకు 200 బిసి, ఎస్సి, ఎస్టీల కు 125 రూపాయలు ఫీజు ఉంటుంది ఆన్లైన్ చేసుకున్న వారికి 13 ఏప్రిల్ రోజున ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఉంటుందని ఎగ్జామ్స్ రాసిన తర్వా త మెరిట్ జాబితా ప్రకారం స్కూల్లో అడ్మిషన్ పొందవచ్చు అని తెలి పారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్తి వివరాల కోసం 967 6017302 కాల్ చేసి తెలుసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు.

## బిజెపి మండల పార్టీ అధ్యక్షునిగా దాసు




**వెల్దుర్తి, జనవరి 9, (జనంసాక్షి):** మండల పరిధిలోని బండ పోసాన్ పల్లి గ్రామానికి చెందిన పడిగె బాబు బిజెపి మండల పార్టీ అధ్య క్షునిగా ఏకగ్రీవంగా గురువారం జిల్లా కేంద్రమైన మెదక్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ చంద్రయ్య, జిల్లా పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గుప్తల ఆధ్వర్యంలో ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ.. బిజెపి పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేస్తానని దేశంలో మోడీ చేస్తున్న సంస్కరణలు ప్రతి ఒక్కరికి తెలిపేటట్లు ప్రయత్నిస్తారని రానున్న రోజుల్లో వెల్దుర్తి మండలంలో లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మృతి చెందిన మున్సిపల్ కార్మికునికి ఆర్థిక సహాయం తూప్రాన్



**తూప్రాన్, జనవరి 9, (జనంసాక్షి):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల రీత్యా నిన్నా మరణించిన గజ్జల పెద్ద ఎల్లం కుటుంబాన్ని పరామర్శించి, మున్సిపాలిటీ కార్యాలయం తరఫున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ చేతుల మీదుగా వారికి,10000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ ఉమా సత్య లింగం, చిట్టిమిల అనిల్, బొల్లు నాగులు,మామిండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకమండలి సభ్యులు దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి





**ఉర్కొండ, జనవరి 09, (జనంసాక్షి):** మండలం లోని ఊరుకొండ పేట గ్రామంలో జనవరి 25 శని వారం రొజు నుంచి జరిగే శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అని రుద్ రెడ్డి తెలియజేశారు. గురువారం రోజు జరి గిన దేవాలయం పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అధికారులు నూతన పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా రాచాలపల్లి గ్రామానికి చెందిన నారెడ్డి సత్యనా రాయణ రెడ్డి ,11 మంది పాలకమండలి సభ్యులు మహబూబ్నగర్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమి షనర్ మదనేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ప్రమాణ స్వీకా రం చేశారు. నూతన పాలకమండలి సభ్యులకు ఎమ్మెల్యే, అధికారులు, మండల మాజీ ప్రజా ప్రతి నిధులు, నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకమండలి సభ్యులు దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని, గత ప్రభుత్వ పాలనలో వీఐపీ శాలు వాల కోసం లక్షల రూపాయల దేవుని సొమ్మును వృథా చేశారని విమర్శించారు. ఇకనుంచి దేవాల యంలో ఒక్క రూపాయి కూడా వీఐపీ శాలువుల కోసం కేటాయించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మగొని వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మాజీ సర్పం చ్‌లు, కార్య నిర్వహణ అధికారి సత్య చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలం లోని గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేత :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదిం టి ఆడబిడ్డల వివాహాలకు కానుకగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను గురువా రం రోజు మండల కేంద్రంలోని రైతు వేదికలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి లబ్ధి దా రులకు అందించారు. ఎమ్మార్వో రామకోటి, ఎంపీ డీవో కృష్ణయ్య మండల అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు

తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులపై దృష్టి పెట్టాలన్నారు. దేశభక్తి గేయలతోవిద్యార్థులు, యువతతో సాంస్కృతిక ప్రదర్శనల ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ విద్యాసంస్థల నుంచి మంచి ప్రదర్శనల్ని ఎంపిక చేయడం, అవార్డుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతి థిగా రాజకీయ ప్రముఖులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సంఘ సేవ కులను ఆహ్వానించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను



పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ పద్మజ రాణి, పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్యారా లీగల్ వాలంటీర్‌గా దరఖాస్తు చేసుకోండి

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 9, (జనంసాక్షి):** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, మెదక్ జిల్లా నందు పారా లీగల్ వాలంటీర్‌లుగా సేవలు అందించుటకు దరఖాస్తులు ఆహ్వానివడం జరిగిందని జిల్లా చైర్ పర్స న్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ అధికార సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదా యం కోసం చూడకుండా స్వచ్ఛందంగా తమ సేవలను అందించే మనస్తత్వం కలిగి సమాజ సేవ దృక్పథం కలిగి ఉండాలి, ఆసక్తి కలిగినవారు తమ బయో డేటా ఫామ్ ను నింపి దానితో పాటుగా సంబంధిత సర్టిఫికెట్ లను జత చేసి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ మెదక్ నందు తేది:24-01-2025 సాయంత్రం 5గంటల వరకు తమ యొక్క దరఖాస్తులను ఇవ్వనావలిసిందిగా కోరారు.

**అర్హతలు :-** 1. 10 తరగతి విద్యార్హత కలిగి ఉండాలి లేదా చదవడం /రాయడం వచ్చి ఉండాలన్నారు. 2. మెదక్ జిల్లా నివాసితులై ఉండాలని 3. టీచర్స్, రిటైర్ టీచర్స్, రిటైర్డ్ గవర్నమెంట్ సర్వంట్స్ మరియు సీనియర్ సిటిజన్స్, ఎం ఎస్ డబ్ల్యూ విద్యార్థులు, అంగన్వాడీ. కార్యకర్తలు, డాక్టర్స్ ఫిజిషన్స్, విద్యార్థులు విద్యార్థులు, రాజకీయేతర వ్యక్తులు, సేవ ఆధారిత ఎన్జీవోస్ మరియు క్లబ్స్, మహిళా సంఘ కార్యకర్తలు మరియు జిల్లా లీగల్ సర్వీస్ అధారిటీ పిఎల్‌విఎస్ గా గుర్తించబడటానికి సరిపోతారు అని భావించే ఇతర వ్యక్తులు ఇందుకు అర్హులు అని తెలిపారు 4.

**ఎంపిక, పదవి కాలం:** పిఎల్‌విఎస్‌డిఐ.ఎస్ఏ ధ్వారా ఏర్పాటు చేయబడిన కమిటీ ద్వారా ఎంపిక చేయబడుతారు, ఒక సంవత్సరం పాటు, చైర్పర్సన్, జిల్లా లీగ ల్ సెల్ అధికారి యొక్క అభీష్టానుసారం పునరుద్ధరణ/ కొనసాగింపుకు లోబ డి ఉంటారు అని అన్నారు.

## అధ్యక్షుడికి ఘన సన్మానం

**న్యాల్ కల్, జనవరి 09, (జనంసాక్షి):** న్యాల్ కల్ మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యదర్శులు సమావేశమై గోవర్ధన్ ను మండల కార్యదర్శిల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎన్నిక కావడం పట్ల మండలంలోని మల్గి గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ జడ్గొండ మారుతి నూతన అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికి మండల పరిషత్ ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్, వైద్యనాథ్, మాణిక్, తదితరులు పాల్గొన్నారు.



## న్యాల్ కల్‌లో..''రంగవల్లి విజేతలకు బహుమతులు అందజేత''



న్యాల్ కల్, జనవరి 09, (జనంసాక్షి): న్యాల్ కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రంగవల్లి (ముగ్గుల) పోటీలో విజేతలుగా ఎంపికైన బాలికలకు బహుమతులను అందజేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో "నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్" ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన బాలికలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో బహుమతుల అందజేత కార్యక్రమంలో విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం, మండల విద్యాధికారి మారుతీ రాథోడ్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ గౌస్, జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు నర్సింలు, న్యాల్ కల్ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ భాజపా.."పట్టణ అధ్యక్షుడిగా పూల"



న్యాల్ కల్, జనవరి 09, (జనంసాక్షి): జహీరాబాద్ భాజపా పట్టణ అధ్యక్షుడిగా పూల సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భాజపా రాష్ట్ర, జిల్లా కార్యవర్గం సమావేశమై తాజాగా పట్టణ నూతన అధ్యక్షుని ఎంపిక చేశారు. ఎంపిక చేయడం పట్ల నూతన పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు, కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధిష్టానం నాపై నమ్మకం ఉంచి బాధ్యతగా అప్పగించిన బాధ్యతను క్రమ శిక్షణతో కట్టుబడి ఉంటానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు. ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ ఎంపీ బిబి పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ముత్తిరెడ్డి, జిల్లా నాయకులు గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## రెండవసారి మండల బిజేపి అధ్యక్షుడుగా పోగుల రాజు



చిన్నశంకరంపేట, జనవరి 9, (జనంసాక్షి): మండల బిజేపి అధ్యక్షుడు గా మరోసారి చిన్న శంకరంపేట మండల కేంద్రానికి చెందిన పోగుల రాజును బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి మరోసారి మండల పార్టీ అధ్యక్షుడు అవకాశం రావడం మరింత భాధ్యతను పెంచినది అని పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి



కృష్ణ, జనవరి 09, (జనంసాక్షి): కృష్ణ మండలం ముడుమాల్ గ్రామానికి చెందిన నర్స తిమ్మక్క ఇంట్లో ఉండగా బుధవారం పురుగుల మందు తాగి చికిత్స నిమిత్తం వెంటనే మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు బుధవారం సాయంత్రం చనిపోయింది, గురువారం తన కొడుకు నర్స చిన్న కురుమప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

### నేడు పుల్లూరు శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహస్వామి
## క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు




సిద్దిపేట బ్యూరో, జనవరి 9, (జనంసాక్షి): సిద్దిపేట జిల్లా పుల్లూరు గ్రామం లోని శ్రీ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం రోజు న పుల్లూరు బండ స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో "వైకుంఠ ఏకాదశి " ఉత్సవం జరుగుతుందని ఆలయ వంశపర్య అర్చకులు రంగా చారి, ఆలయ దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య తెలపడం జరిగింది ఆలయంలోఉదయం 4 గంటలకు శ్రీ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం జరుగుతాయి. స్వామి కిఅలంకరణ జరుగుతుంది. ఉదయం 5:30 గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ మూర్తుల ను శావ పై అలంకరించి బండపై ఊరేగింపు జరుగుతాయి. స్వామి ఉత్సవ మూర్తులు దేవాలయంలోకి తిరిగి ఉత్తర ద్వారం గుండా లోపలికి వచ్చిన తరువాత ప్రత్యేక పూజల తరువాత భక్తులకు ఉత్తర ద్వారం గుండా లోపలికి వచ్చి శ్రీ స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి, వెంకటేశ్వర స్వామి దర్శనానికి అనుమతి.. తీర్థ ప్రసాదం వినియోగం ఉంటుంది.కావున భక్తులు పెద్ద సంఖ్య లో "వైకుంఠ ఏకాదశి ఉత్సవం లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా సూచన అని సాయంత్రం వరకు స్వామి దర్శనం ఉంటుంది అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



చిన్నశంకరంపేట, జనవరి 9, (జనంసాక్షి): శంకరంపేట్ మండలం జంగారాయి గ్రామానికి చెందిన కర్రోళ్ల నర్సయ్య ఇటీవల మృతి చెం దిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి 5000 రూపా యల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం సురేష్ సొసైటీ డైరెక్టర్ చౌటకూరి శ్యామ్ నాయకులు కర్రోళ్ల శ్యామ్ పాల్గొన్నారు.

## మండల సమాఖ్య సభ్యులకు శిక్షణ



చిన్నశంకరంపేట, జనవరి 9, (జనంసాక్షి): చిన్న శంకరం పేట మండల సమాఖ్య కార్యాలయంలో ఉన్నతి కార్యక్రమంలో భాగంగా సేంద్రియ వ్యవసాయం, వర్మీ కంపోస్ట్, సేంద్రియ పదార్థాలతో సబ్బులు, టైలరింగ్, పెరటి కూరగాయల పెంపకంపై శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు మన కృషి విజ్ఞాన కేంద్రం నుండి సైంటిస్టులు శ్రీ రవికుమార్, భార్గవి, ఎంపీడీవో దామోదర్, జేడీఎం ఈజీ ఎం ఏపిఎం ట్రైనర్ పార్వతి పాల్గొన్నారు.

## నూతన సాంకేతికతో ఎక్కువ ఆదాయం



పాపన్నపేట, జనవరి 09, (జనంసాక్షి): నూతన సాంకేతికతో మేలు జాతి ఆవు దూడల పుట్టుకతో పశు పోషకులకు తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం ఉంటుందని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.వెంకటయ్య పేర్కొన్నారు. మండల పరిధి లోని పొడ్చన్ పల్లి గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరంలో పశు పోషకులకు పలు సూచనలు చేశారు.పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,పశువుల ఎద లక్షణాలు గుర్తుంచి చుడి కట్టే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు.నట్టల నివారణ మందుని లేగ దూడలకి తాగించడం వలన ఆరోగ్యంగా ఎదుగుతాయన్నారు.49 పశువులకు గర్భాధారణ చికిత్స,5 పశువులకు కృతిమ గర్భధారణ,45 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు.మందులు పంపిణీ చేశారు.జిల్లాలో జరిగే పశు గణనకు సహకరించాలన్నారు.ఈసందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా పశు గణాభివృద్ధి,కార్యనిర్వహణ అధికారి డాక్టర్ రాంజీ,మండల పశు వైద్యాధికారి సౌమ్య,కొడపాక పశు వైద్యాధికారి ప్రవీణ్,జూనియర్ వెటర్నరీ అధికారి సతీష్,గోపాలమిత్ర సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

### సీఐ, రైతుల కరకముల చేత..
## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ





న్యాల్ కల్, జనవరి 09, (జనంసాక్షి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రజా సమస్యలే పరిష్కారం దిశగా, దినదిన అభివృద్ధి సాధిస్తున్న "జనంసాక్షి" 2025 నూతన క్యాలెండర్‌ను జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు, డప్పూర్ గ్రామానికి చెందిన పలువురు రైతుల కరకముల చేత ఆవిష్కరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పత్రికలు మరింతగా సేవలు అందించాలని సీఐ సూచించారు. డప్పూర్ గ్రామంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ, రైతు నాగన్న, శ్రీ సాయిబాబా ఫర్టిలైజర్ నిర్వాహకులు గుండప్ప, రైతులు శివరాజ్, జగ్గు, తుకారాం, బసన్న, రఫీ, సురేష్, సుభాష్, విట్టల్, హనుమంతు, నర్సింలు, న్యాల్ కల్ కు చెందిన రైతులు, యువకులు బసవరాజ్, యాదగిరి, మల్లారెడ్డి, జగన్నాథ్ రెడ్డి, పాల్గొన్నారు.

### తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షులుగా
## భూమన్న జానకిరామ్ గౌడ్



తూప్రాన్, జనవరి 9, (జనంసాక్షి): తూప్రాన్ మున్సిపల్ పట్టణ బిజెపి అధ్యక్షునిగా భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ను రెండోసారి భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజక వర్గం తూప్రాన్ పట్టణ అధ్యక్షునిగా నియమిస్తూ ఆపార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సారంగుల అమర్ నాథ్ ప్రకటించారు. బిజెపి సంఘటన పర్వం పార్టీ అంతర్గత ఎన్ని కలలో భాగంగా తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షుడుగా జానకిరామ్‌ను నియమించారు. కాగా ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి పార్టీ భాధ్యతలు అప్పగించినందుకు ఆం దుకు తగిన విధంగా న్యాయం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. తనకు పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎం.పి రఘునందన్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

## కార్యదర్శుల ఫోరం ఎన్నిక ఏకగ్రీవం

• న్యాల్ కల్ మండల అధ్యక్షుడిగా జి.గోవర్ధన్



న్యాల్ కల్, జనవరి 09, (జనంసాక్షి): న్యాల్ కల్ మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. "తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల న్యాల్ కల్ మండల ఫోరం" ఎన్నికల అధికారి ఎంపీడీఓ రాజశేఖర్, ఎంపీఓ సురేష్ కుమార్‌ల పర్యవేక్షణలో గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రశేఖర్, సహ కారదర్శిగా సంతోష్, ప్రచార కార్యదర్శిగా కిషన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, ప్రతాపరెడ్డి, జయసింగ్, మల్లి కార్జున్, నర్సింలు, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల నూతన అధ్యక్షుడు గోవర్ధన్ ఆనందం వ్యక్తం చేశారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.



## డిపిఒ ఆకస్మిక తనిఖీ

**హత్నూర జనవరి 9 (జనంసాక్షి) :** మండలం పరిధిలోని కాసాల గ్రామ పంచాయతీని గురువారం జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఆదాయ వ్యయాల రికార్డులను పరిశీలించారు.అనంతరం పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి నర్సరీ నిర్వహన,మొక్కల పెంపకం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా వైకుంఠ దామాన్ని పరిశీలించారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, కారో బార్ సురేష్ తదితరులు ఉన్నారు.

## రైతు రక్షణ సమితి క్యాలెండరు ఆవిష్కరణ



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి):** తెలంగాణ రైతు రక్షణ సమితి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో అడిషనల్ కలెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు.రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు,జిల్లా అధ్యక్షులు పత్రాల యాదగౌడ్,జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమూల మైసయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు మసునూరి శ్రీశైలం యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రం బాబాగౌడ్,ప్రధాన కార్యదర్శి షేక్ మదర్,కార్యదర్శి సిద్దిరాములు గౌడ్,చౌదం నరేందర్,బోయిని రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడిగా హరీష్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి) :** కొల్చారం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా హరీష్ ఎన్నికయ్యారు. మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం నూతన మండల అధ్యక్షులు నియామకం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా పోలింగ్ అధికారిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు మీసాల చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది. దీనికి బూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు మరియు మండల సీనియర్ నాయకులు అభిప్రాయం మేరకు జిల్లా వర్కింగ్ కమిటీ మరియు రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకొని ప్రకటించారు. ఈ సందర్భంగా కొల్చారం మండల బిజెపి అధ్యక్షునిగా ఘనపూర్ హరీష్ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మండల ఇంచార్జ్ వాళ్దాసు మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్, మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్, కొల్చారం మండలం మాజీ అధ్యక్షుడు పాతూరి దయాకర్ గౌడ్, కొల్చారం మండల కిసాన్ మోర్చాఅధ్యక్షులు రవికాంత్, కొల్చారం మండల గిరిజనమోర్చా అధ్యక్షులు కేతావత్ పూల్ సింగ్, రంగంపేట శక్తి కేంద్రం ఇంచార్జ్ చిట్యుల గిరి, పైతర బూత్ అధ్యక్షుడు కోరంపల్లి సురేష్, ఎనగండ్ల బూత్ అధ్యక్షులు శ్రీశైలం, కిష్టాపూర్ బూత్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, చిన్నగంపూర్ బూత్ ప్రధాని కార్యదర్శి కొత్త కిరణ్ మరియు వివిధ మండల బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



## రంగంపేట పాఠశాలను సందర్శించిన ఎస్ఈఆర్టి బృందం



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 9 (జనంసాక్షి):** జిల్లాలోని కొల్చారం పరిధిలోని రంగంపేట లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ బృందం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్ రెడ్డి తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మూడు, ఐదవ తరగతులలో తెలుగు ఆంగ్ల బోధనను పరిశీలించి, ఎఫ్ ఎల్ ఎన్ సోపానాలు, అలైన్మెంట్, వర్క్ బుక్ కృత్యాల ప్రదర్శనను పరిశీలించారు. తరగతుల వారీగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. ఎఫ్ ఎల్ ఎన్ మూల్యాంకన ప్రశ్నాపత్రాలను, ప్రగతి నివేదికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు హిమబిందు, విశ్వరూప, గణేష్, పద్మజ, సిఆర్పి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్ అదృశ్యం



**హయత్‌నగర్, జనవరి 9 (జనం సాక్షి) :** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరభద్రనగర్ కాలనీలో నివాసం ఉంటున్న పెరుమళ్ల రాజేశ్వర్(41) ముషీరాబాద్ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కండక్టర్ అదృశ్యమయ్యాడని హయత్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. డ్యూటీకి పోతున్నానని చెప్పి ఇంతవరకు రాలేదని అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలియజేశారు.

## ముగ్గురు విద్యార్థుల అదృశ్యం









**హయత్ నగర్, జనవరి 9(జనం సాక్షి) :** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు బాలురు అదృశ్యమయ్యారని హయత్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. హయత్‌నగర్ కాసు కాలనీకి చెందిన బద్దెపూరి శ్రీ చరిత్ (12), బంజారా కాలనీకి చెందిన అప్పు చరణ్ (13), శాంతినగర్‌కి చెందిన కార్తీక్ (13) అను విద్యార్థులు బుధవారం ఉదయం స్కూల్‌కి వెళ్తున్నామని చెప్పి రాలేదని వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నామని హయత్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

## సీజ్ చేసిన 4 ఆటోలు ఒక కారు దగ్ధం

**నర్సాపూర్, డిసెంబర్9 (జనంసాక్షి) :** నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపోలో గురువారం ఆర్టీఏ అధికారులు సీజ్ చేసిన వాహనాల్లో మంటలు చెలరేగడంతో నాలుగు ఆటోల తోపాటు ఓ కారు దగ్ధమైంది,డిపో ప్రాంగణంలో ఆర్టీఏ అధికారులు సీజ్ చేసిన వాహనాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో 4 టాటా ఏస్ ఆటోల తోపాటు ఒక కారు పూర్తిగా కాలిపోయింది. గమనించిన డిపో సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.





## దాతల సహకారం మరువలేనిది

**జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి**

**నర్మేట ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించిన లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ భాస్కర్**

**నంగునూరు, డిసెంబర్ 9 (జనంసాక్షి) :** భాస్కర్ లోహిత సాయి కార్డియాక్ సెంటర్ సిద్దిపేట ఆర్థిక సహాయంతో నంగునూరు మండలం నర్మేట ఎంపీపీ ఎస్ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు రూ.35,000/- విలువైన క్రీడాదుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రభుత్వ పాఠశాలలను దాతల సహకారంతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని జీవితంలో గొప్పస్థాయికి ఎదగాలని, కన్న తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చి సమాజంలో మంచిపేరు, ప్రఖ్యాతులు గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ లింగంపల్లి రజితాకునూర్ ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, అర్షద్, యాదగిరి,. సునీత లలిత, గ్రవన్, సిఆర్పి రేణుక విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాంకేతిక పద్ధతులపైన విద్యార్థులకు అవగాహన

**డిడిఎస్ కెవికె శాస్త్రవేత్తలు**







**సంగారెడ్డి జహీరాబాద్ జనవరి 09 (జనంసాక్షి) :** జహీరాబాద్ రైతు సదస్సు, గ్రామీణ వ్యవసాయ పని అనుభవం కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ అఫ్ అగ్రికల్చర్ వ్యవసాయ విద్యార్థులు డి డి యస్ -కె వి కె జహీరాబాద్ లో ఘనంగా రైతు సదస్సు నిర్వహించి వివిధ నూతన సాంకేతిక పద్ధతులపైన వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ డా.రాజారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు వేసి సాంకేతికత వాడి అధిక లాభాలు తెచ్చుకోవాలి అని అన్నారు.అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ బిక్షపతి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టిబడి తో ఎక్కువ లాభలు వచ్చేలా చేయాలి అని అన్నారు. చెరుకు పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఫాతిమా తబస్సు మాట్లాడుతూ చెరుకు లో వేరు కుళ్ళు లక్షణాలు, వాటి సమగ్ర నివారణ చర్యలను వివరించారు. డిడియస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.దివ్య వెలుగురి మాట్లాడుతూ విద్యార్థినిలు వ్యవసాయ రంగం లో నూతన సాంకేతిక వినియోగించి చిరు ధాన్యాల సాగును పెంచేలా రైతులను ప్రోత్సహించాలని అని అన్నారు. డిడియస్ కేవికె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. వరప్రసాద్ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతి లో వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు యస్. లావణ్య, హాజిరోద్దీన్ మాట్లాడుతూ యాసంగి పంటల గురించి వివరించారు. ఈ కార్యక్రమం తర్వాత కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులు యాసంగి పంటల యాజమాన్య చీడపిడాలు, తెగులు పైన చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విధ్యార్థినిలు, డి డి యస్ కెవికే సిబ్బంది హుగ్గెళి, రంజోల్, గొడగార్పల్లి, మెట్లకుంట లచ్చనాయక్ తండా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.